# ప్రజాపాలన

సెప్టెంబర్ 29- 2018
శనివారం
పేజీలు:8

హైదరాబాద్ ప్లస్

హైదరాబాద్,రంగారెడ్డి,నల్లగొండ,మహబూబ్‌నగర్,ఖమ్మం,ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,మెదక్,వరంగల్, పెద్దపల్లి


### చార్మినార్ పెడెస్టేరియన్ ప్రాజెక్ట్ ద్వారా

# హెరిటేజ్ నిర్మాణాలకు పూర్వ వైభవం

## చార్మినార్‌కు స్పెషల్ స్వచ్ఛ ఐకానిక్ ప్లేస్‌గా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం



**హైదరాబాద్(ప్రజాపాలన):** చార్మినార్‌తో పాటు పరిసర ప్రాంతాల చారిత్రక కట్టడాలను అభివ ృద్ధి, పునరుద్దరణ, స్వచ్ఛ కార్యక్రమాల నిర్వహణకు గుర్తింపుగా చార్మినార్‌కు స్పెషల్ స్వచ్ఛ ఐకానిక్ ప్లేస్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వ డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

చారిత్రకంగా, సాంస్క ృతికంగా ఘన చరిత్ర కలిగిన హైదరాబాద్ నగరంలో ప్రముఖ వారసత్వ కట్టడాలను పునరుద్దరించి భావి తరాలకు అందించే బ ృహత్ ప్రణాళికలను రూపొందించి పకడ్బందిగా అమలు చేస్తోంది. జీహెచ్‌ఎంసీ ప్రధానంగా చార్మినార్ పెడెస్టేరియన్ ప్రాజెక్ట్ పనులను ముమ్మరంగా చేపట్టడమే కాకుండా చార్మినార్‌కు నాలుగు వైపులా ఉన్న చార్ కమాన్‌లను ఓల్డ్ సిటీకి ప్రత్యక ఆకర్షణగా ఉన్న చుడీబజార్, ముర్గీచౌక్, క్లాక్‌టవర్, జుల్ఫికన్ కమాన్, మోజంజాహీ మార్కెట్‌లను పునరుద్దరించడం ద్వారా వాటికి పూర్వ వైభవం తేవడానికి జీహెచ్‌ఎంసీ ప్రత్యేక నిధులను కేటాయించి పనులను చేపట్టింది. దీనిలో భాగంగా ఈ క్రింది హెరిటేజ్ కట్టడాల పునరునిర్మాణ పనులను ముమ్మరంగా చేపట్టారు. జీహెచ్‌ఎంసీ చేపట్టిన ఈ పునరుద్దరణ పనులకు గుర్తింపుగా చార్మినార్‌ను స్పెషల్ స్వచ్ఛ ఐకానిక్ ప్లేస్‌గా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. స్వచ్ఛ భారత్ మిషన్ కార్యక్రమ స్ఫూర్తిలో భాగంగా చార్మినార్‌తో పాటు పరిసర ప్రాంతాలను పూర్తిస్థాయిలో పర్యాటక ఫ్రెండ్లీగా అభివ ృద్ధి చేయడం, పూర్తిస్థాయిలో శానిటేషన్ కార్యక్రమాల నిర్వహణకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్టు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఎం.దానకిషోర్‌కు రాసిన లేఖలో కేంద్ర ప్రభుత్వ డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ అవార్డును స్వీకరించడానికి స్వచ్ఛ భారత్ మిషన్ 4వ వార్షికోత్సవం అయిన అక్టోబర్ 2న న్యూఢిల్లీలోని ప్రవాసి భారతీయ కేంద్రంలో జరిగే కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా జీహెచ్‌ఎంసీ కమిషనర్ దానకిషోర్‌ను కోరింది.

**చార్మినార్ పెడెస్టేరియన్ ప్రాజెక్ట్ పనులు...**

అంతర్జాతీయ పర్యాటక స్థలాల్లో ఒకటైన చార్మినార్‌తో పాటు పరిసర ప్రాంతాలను అభివ ృద్ధి చేయడానికి చేపట్టిన చార్మినార్ పెడెస్ట్రేరియన్ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. 2006 అక్టోబర్ మాసంలో రూ. 35.10కోట్ల రూపాయలతో మొదలు పెట్టిన ఈ చార్మినార్ ప్రాజెక్ట్ పనులు అత్యంత వేగంగా కొనసాగుతున్నాయి. మొత్తం రూ. 35.10కోట్ల వ్యయంతో చేపట్టే ఈ చార్మినార్

8లో

# కొమురవెల్లిలో కార్డన్ సెర్చ్



సిద్దిపేట: సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద పోలీసులు ఇవాళ ఉదయం కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సిద్దిపేట పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీలలో ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలతో పాటు 150 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సరైన గుర్తింపు పత్రాలు లేని 150 ద్విచక్ర వాహనాలు, 10 ఆటోలు, 1 జేసీబీ, 3 కార్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ వాహనాలను సిద్దిపేట న్యాయస్థానంలో ప్రవేశపెడతామని, సరైన ధ్రువపత్రాలు చూపించి వాహనదారులు తమ వాహనాలను తీసుకెళ్లవచ్చని సీపీ తెలిపారు. చుట్టుపక్కల అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీపీ కోరారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. శాంతి భద్రతల నిర్వహణ, నేరాల నియంత్రణలో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ చేస్తున్నట్టు తెలిపారు. ప్రజల మధ్య స్నేహభావాన్ని పెంపొందించేందుకు, ప్రజలలో ఉన్న అపోహలు తొలగించడానికి సెర్చ్ ఉపయోగపడుతుందన్నారు. దూరప్రాంతాల నుండి వచ్చిన వారికి సెక్యూర్డ్ భావన కలుగుతుందని అన్నారు. పరిచయం లేని వారికి ఇల్లు అద్దెకు ఇవ్వవద్దని, వాహనాల పత్రాలు లేకుండా నడిపితే చట్టపరమైన చర్యలు

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

## స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి



చిట్యాల19(ప్రజాపాలన)ఆశీర్వదించండి అభివ ృద్ధి చేస్తానని స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి అన్నారు.శుక్రవారం మండలంలోని చల్లగరిగ, ముచినిపర్తిలలో వాడవాడలా ఇంటింటికీ కాలినడకన నడుస్తుండగ ప్రజలు బ్రహ్మరథం పట్టారు.ఈ సందర్భంగా స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ గత పాలకులు 60సంవత్సరాలలో చేయని అభివ ృద్ధి ని ఈ నాల్గునర సంవత్సరాల లో చేసాను. మళ్ళీ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

స్వాతంత్ర్యం సిద్దించిన నాటి నుంచి గత ఆరు దశాబ్ధాల కాలంపాటు.. ఆంద్రాపాలకుల పాలనలో ఆగమైన రైతాంగానికి ఆసరా నిలిచేందుకు.. స్వరాష్ట్రాన్ని సాధించి, ప్రపంచంలోనే మార్గదర్శిగా తెలంగాణను నిలబెట్టిన ఘనుడు మన తెలంగాణ బాపూజీ, సియం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. సమైఖ్య రాష్ట్రంలో రైతన్నల బాగోగులు మరిచి, ప్రాజెక్ట్‌ల పేరుతో కోట్లు కొల్లగొట్టిన ఘనుతను సాధించింది కాంగ్రెస్ పార్టీ. స్వరాష్ట్రంలో రైతులను రాజులను చేయాలన్న సంకల్పంతో సాగునీటి కోసం ప్రాజెక్ట్‌ల నిర్మాణం, బోరుబావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న అన్నధాతలకు అండగా 24 గంటల కరెంటు, పెట్టుబడి కోసం ప్రతి పంటకు 4 వేల సాయం అందిస్తూ.. తెలంగాణ తలాపున పారుతున్న గోదావరి జలాలతో తెలంగాణ గడ్డను తడిపి.. బంగారు పంటలు పండించేందుకు గోదావరి నదిపై ప్రాజెక్ట్‌లను నిర్మించి రైతంగానికి సాగునీరందించాలన్నసంకల్పం ముఖ్యమంత్రి చంద్రశేఖరుడుది.

తెలంగాణ రైతాంగాం కోసం నిరంతరం

2లో

# రెడ్యానాయక్‌కు ఓటు అడిగే హక్కు లేదు

**●నర్సింహులపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు జినుకల రమేష్**

**●రేవంత్ రెడ్డిపై జరిగిన ఐటీ దాడులకు నిరసనగా కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం**



నర్సింహులపేట, సెప్టెంబర్ 28 (ప్రజా పాలన): మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జినుకల రమేష్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అయన మాట్లాడుతూ రెడ్యానాయక్ కు నియోజకవర్గ ప్రజల ఓటు అడిగే హక్కు లేదని అన్నారు. ఇన్ని సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీ చేత గెలిచి తన అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు పదవి మీద వ్యామోహంతో చేసిన అక్రమాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతో కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి టీఆర్ఎస్ పార్టీ లోకి వెళ్లడం జరిగిందని అన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి పై ఐటి దాడులు జరిగిన నేపథ్యంలో కేసీఆర్ ను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీని ధైర్యంగా ఎదుర్కోలేక ఇలా దొంగ దెబ్బ తీయడం సబబు కాదని నుండే దమ్ముంటే ఎదురుగా ధైర్యంగా ఎదుర్కోవాలని అన్నారు. రేవంత్ రెడ్డిపై జరిగిన ఐటీ దాడులకు నిరసన తెలుపుతూ కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షుడు గుండగాని వెంకన్న, డొనికెని సారయ్య, చిర్ర సతీష్, ఆవుల మహేష్, డొనికెని రామ్మూర్తి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలేటి రామయ్య పల్లెలో సామూహిక శ్రీమంతం



చిట్యాల 28 ( ప్రజా పాలన) చిట్యాల మండలం లోనే ఏలేటి రామాయపల్లి అంగన్వాడి సెంటర్లలో శుక్రవారం అంగన్వాడి టీచర్ అల్లూరి ప్రతిభ ఆధ్వర్యంలోగర్భిణులకు సీమంతాలు బాలింతలకు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సూపర్వైజర్ కవిత పాల్గొని గర్భిణులు తీసుకోవలసిన పోషకారం వాటి విలువలను వివరించారు. అనంతరం గర్భిణులకు పూలు, పండ్లు, గాజులు, కొత్త బట్టలు, మిఠాయిలతో సామూహిక శ్రీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుమలత ఆశ కార్యకర్త విశాల గర్భిణి స్త్రీలు ఏలేటి కమల, బుర్రి సుమలత,ఉమ్మనవేణి కోమల, జిల్లెల్ల ఝాన్సీ, తుమ్మ రేణుక, ఏలేటి లావణ్య, ఏలేటి శిరీష, మర్రి రేణుక అంగన్వాడి ఆయా సరిగొమ్ముల కోమల తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజి మ్యాన్ వాల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి హమీద్ పటేల్



శేర్లింగంపల్లి ప్రజాపాలన న్యూస్: కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ షేక్ హమీద్ పటేల్ కొత్తగూడా ,కొండాపూర్ రాగవేంద్ర కాలనీ లలో ఏస్ ర్ పి ,ఏస్ ఏప్ ఏ కార్పొరేటర్ కార్యాలయములో సమీక్షా సమవేశం నిర్వహించినారు హమీద్ పటెల్ మాట్లడుతూ మీ ఏరియాలలో చాల సమస్యల ఉన్నాయి ఈ సమయములో ప్రచారానికి ఎంఎల్ఎ ,ఎంపీలు ,మంత్రులు వస్తారు మీరు మీ పని చేస్తున విధానము తెలిసిపోతూంది కాబట్టి ఎప్పటి అప్పుడు మీరు పనులను పరిశీలనలో పెట్టుకొని జాగ్రత్తగా పనిచేయండి మీకు ఇబందులు ఉన్న చెప్పండి అని అన్నారు అయితే పని చేసే స్టాప్ తక్కువ ఉన్నారు అట్టోలు ట్రాక్టర్లు తక్కువగా ఉన్నదున పనుల అలస్యము అవుతున్నధి అని పనిచేసే కార్మికులు చెప్పడంతో మీ సమస్యలను అధికారుల ద ృష్టికి తీసుకవెళుతాను కని మీరు మాత్రము చాలా బాద్యతాపూర్వకంగా పనిచేయండి అని తెలిపారు ఈ మీటింగ్లో రాజయ్య ,నందకుమార్ ,వేణుగోపాల్ మహెష్ జాలీలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

# పేరు మార్పిడితో పాస్ పుస్తకాలు చేస్తున్న ఎంఆర్ఓ



కూసుమంచి ప్రజా పాలన: మండలంలోని పెరికసింగరం రెవెన్యూ పరిదిలోని వీరమల్లు తండ వాసి తేజావత్ రాధ మా భూమిని సంబందిత కూసుమంచి రెవిన్యూ అధికారులు అక్రమంగా వేరే వ్యక్తి పేరుతో పాస్ పుస్తకాలు స ృష్టించారని మా పేరుతో పాస్ పుస్తకాలు ఉన్నాయని కూసుమంచి బ్యాంకు లో లక్ష రూపాయల లోన్ ఉన్నాయని ధనార్జన లాభం కోసం కూసుమంచి రెవిన్యు అధికారులు వేరే వ్యక్తికి పాస్ పుస్తకాలు చేశారంటూ ఎంఆర్ఓ ఆఫీస్ యందు భాదిత కుటుంబ సబ్యులు తేజావత్ రాధ వారి గ్రామస్థులతో ఎంఆర్ఓ ఆఫీస్ నందు టెంట్ వేసి నిరసన వ్యక్తం చేశారు . ఇప్పటికైనా సంబందిత జిల్లా అధికారులు వారి కుటుంబాన్ని ఆదుకొని న్యాయం చెయ్యాలని లేకపోతే మాకు చావులే శరణమని చెబుతున్నారు.

# ఉద్యమ వీరుడు భగత్ సింగ్ 111వ జయంతి వేడుక

తొర్రూరు మహబూబాబాద్/ (ప్రజాపాలన): ఈరోజు ఉద్యమ నాయకుడైన భగత్ సింగ్ జయంతిని తొర్రూర్ డివిజన్ కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కాసోజు సాయినాథ్ మరియు కార్యదర్శి మార్క శివప్రసాద్ అలాగే జిల్లా కమిటీ సభ్యుడు లవిషెట్టి ప్రసాద్, మధుకర్, సందీప్, సురేష్, మణీ తదితరులు పాల్గొన్నారు.





**సెప్టెంబర్28మహబూబాబాద్ మరిపెడ(ప్రజాపాలన)మరిపెడ మండలం వెంకాంపాడ్ గ్రామం బాదవాత్ బిచ్య (63) మ ృతి చెందడంతో వారి పార్థివదేహనికి పూల మాల వేసి నివాళిఅర్పించిన డోర్నకల్ నియోజకవర్గ టిఅర్ఎస్ పార్టీ యువజన నాయకులు డియస్ రవిచంద్ర వారి వెంట గ్రామ నాయకులు ,మండల టిఅర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు గంట్ల మహిపాల్ రెడ్డి,మేన వెంకన్న,వుల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.**

# జర్నలిస్టుల సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వాలు-సీపీఎం

## ఇండ్ల స్థలాల కోసం ప్రారంభమైన రిలేదీక్షలు



భద్రాద్రి కొత్తగూడెం: జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని సీపీఎం నాయకులు అన్నవరపు సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వాలు మారుతున్న జర్నలిస్టుల తలరాతలు మాత్రం మారడంలేదనని ఆవేదన వ్యక్తం చేశారు. విలేకర్లకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ప్రక్కనున్న ధర్నాచౌక్ వద్ద రిలేదీక్షలు చేపట్టడం జరిగింది. ఈ దీక్షలను అన్నవరపు సత్యనారాయణతో పాటుగా కొంత మంది సీనియర్ జర్నలిస్టులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ప్రజాసమస్యలను, ప్రభుత్వాల సంక్షేమ పథకాలను పత్రికల ద్వారా ముందుకుతీసుకుపోతున్న పాత్రికేయులు అనేక సమస్యలతో ఇబ్బందుపడుతుండడం అత్యంత బాధకరమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి

ఉందని చెప్పడం జరిగిందన్నారు. అయితే ఈ మాట నీటి మూటగానే మారిందని వాపోయారు. విలేకర్లకు ఇంటి స్థలాలతో పాటు పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇంటిస్థలాలు ఇచ్చే వరకు సీపీఎం పార్టీ అండగా నిలుస్తోందన్నారు. సమస్యల సాధన కోసం పాత్రికేయులు నిరంతరం పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షా శిబిరంలో వివిధ పత్రికలకు చెందిన విలేకర్లు, ఎలక్ట్రానిక్ మీడియా వారు పాల్గొన్నారు.

# పేదోడి గుండె చప్పుడు కాంగ్రెస్ జెండా

- మాజీ ఛీఫ్ విఫ్ గండ్ర వెంకటరమణ రెడ్డి
- అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సంపాదించారు
- ఒక్క ఓటు వేస్తే నలుగురు ఎమ్మెల్యేలు వచ్చారు



మొగుళ్లపల్లి / ప్రజాపాలన : పేదోడి గుండె చప్పుడు కాంగ్రెస్ పార్టీ జెండా అని మాజీ చీఫ్ విఫ్ గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు.నరసింగపూర్, వేములపల్లి, గుడిపహాడ్, బంగ్లాపల్లి,పిడిసిల్లా, యెల్లారెడ్డిపల్లి, ముల్కలపల్లి,కొరికిషాల గ్రామాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నది ఒక్క కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గత ఎన్నికల్లో ప్రజలను మభ్య పెట్టి ఎన్నికల్లో గెలిచారు అన్నారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్స్ ఆశ చూపెట్టి పేద ప్రజల నోట్లో మట్టి కొట్టారు అన్నారు. ఎక్కడ ఇళ్ళు కట్టిన దాకాలాలు లేవు అన్నారు. ఒక్క సీఎం నియోజకవర్గంలో ఇళ్ళు కట్టి వాటినే రాష్టం అంత ప్రచారం చేస్తూ కాలం వెళ్లదీసి మళ్ళీ ఎన్నికలకు వస్తున్నారు. అన్నారు.నాలుగున్నర సంవత్సరాలుగ రాష్టాన్ని అడ్డగోలుగా దోచుకున్నారని అన్నారు .మిషన్ భగీరథ పేరుతో వెలకోట్లు కమిషన్ తీసుకున్నారు అన్నారు. నీళ్లు ఇవ్వనిదే ఓట్లు అడగా ముఖ్యమంత్రి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తున్నారు అన్నారు. బంగారు తెలంగాణ అని చెప్పుకుంటూ అప్పుల తెలంగాణ చేశారు అన్నారు.భూపాలపల్లి నియోజకవర్గం లో నేను చేసిన అభివ ృద్ధి తప్ప కొత్తగా జరిగింది ఏమిలేదన్నారు .నేను తెచ్చిన అభివ ృద్ధి పనులకే శంకుస్థాపనలు,ప్రారాంబోత్సవాలు చేశారు తప్ప ఒక్కటి కొత్త పని చేయలేదు అన్నారు. ఈ మండలంలో ఒక్క కొత్త పని ఐన మొదలు పెట్టారా అన్నారు. ఈ మండల లో డబుల్ బెడ్ రూమ్స్ అని చెప్పి ప్రజలను నాన ఇబ్బందులు పెట్టి చివరకు ఇచ్చిన వాటిని అయిన కట్టారా అంటే అది లేదు పిచ్చి మొక్కలు మొలిచే స్ధాయికి వచ్చాయి అన్నారు.మీరు ఓటు వేసిన నాయకుడు ఏ నాడు అయిన మీ గ్రామంలో ఒక్కరోజు అయిన తిరిగి సమస్యలు పరిష్కారం చేసారా అన్నారు. దోచుకోడమే తప్ప ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. నియోజవర్గాన్ని మండలానికి ఒక్కరు పంచుకొని ఇష్ట రీతిన వసూళ్లకు పాల్పడుతూ ప్రజలనుండి దోచుకున్నారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు, ఒక లక్ష గ్రాంటు, ఆమ్ ఆద్మీ భీమా యోజన, అభయహస్తం, ఒక్కో సంఘానికి పధిలక్షల రుణాలు, ప్రతి మహిళకు ఐదు లక్షల భీమా, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి ఉచితంగా గ్యాస్ సిలిండర్స్, వ్యవసాయ రుణాలు మాఫీ, వడ్డీ లేని వ్యవసాయ రుణాలు, సన్న బియ్యం, ఇంట్లో ఎంతమంది వ ృద్దులు ఉంటే అంత మందికి పెన్షన్స్, పెన్షన్ వయస్సు కూడా తగ్గిస్తాం అన్నారు. ఒంటరి మహిళలు, వ ృద్ధులు, విలాంగులకు బీడీ, చేనేత కార్మికులకు పెన్షన్స్ అన్ని పెంచుతాం అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేసుకున్న వారికి అదనంగా మరో లక్ష ఇస్తాం అలాగే బిల్లులు రాని వారందరికీ బిల్లులు ఇస్తాం అన్నారు.రాష్టంలో రైతులకి గిట్టుబాటు ధర లేక రైతులు అరిగోసా పడ్డారు అన్నారు. కనీసం మద్దతు ధర కలిపించలేని ప్రభుత్వం టిఆర్ ఎస్ అన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని పంటలకు మద్దతు కలిపించాం అన్నారు. కనీసం రేషన్ సరుకులు కూడా సక్రమంగా ఇవ్వని ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది టిఆర్ ఎస్ ప్రభుత్వం అన్నారు కాంగ్రేస్ ప్రభుత్వం లో ప్రజలకి 9 రకాల నిత్యావసర సరుకులు ఇచ్చేది అన్నారు కానీ అవన్నీ తీసేసి పేద ప్రజలను నాన కష్టాలు పెట్టారు అన్నారు. మహిళ మంత్రి లేకుండా ఉన్న కేబినెట్ ఇదే అన్నారు అన్నారు.మహిళలు అంటే కేసీఆర్ కి లెక్కలేదన్నారు. అసలు మహిళ సంక్షేమం గురుంచి ఏ ఒక్క రోజు అయిన పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.టిఆర్ ఎస్ చెప్పే గారడి మాటలకు ప్రజలు మరో సారి మోసపోవద్దని అన్నారు తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్టానికి తొలి ముఖ్యమంత్రిగా దళితుడిని చేస్తానని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి రాగానే విస్మరించాడని రాష్టానికి కాపాల కుక్కలాగా ఉంటానని మతతప్పితే తల నరుకుంటానని చెప్పిన కేసీఆర్ తానే ముఖ్యమంత్రి పదవి చేపట్టారని అన్నారు. రాష్టంలో నిరంకుశత్వా పాలన సాగించిన ఘనుడు కేసీఆర్ అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, కేజీ టు పీజీ ,ఉచిత నిర్బంధ విద్య, మెరుగైన వైద్య సదుపాయాలు, దళితులకు మూడు ఎకరాల భూమి, గిరిజన, మైనారిటీలకు12 శాతం రిజర్వేషన్లు, వంటి హామీలు ఒక్కటి నేటికి అమలు కాలేదు అన్నారు. ప్రగల్బాలు పలకడం లో టిఆర్ ఎస్ అధినేతకు ఎవరు సాటిలేరని అన్నారు. తెలంగాణ లో కోటి ఎకరాలకు సాగు నీటిని అందిస్తానని చెప్పి ప్రాజెక్టులను రీడిజన్ పేర వేళా కోట్లు దండుకున్నారు తెలిపారు. కావున ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్ట పడి అధికారంలోకి వచ్చే దిశగా క ృషి చేయాలన్నారు. అంతేకాకుండా వచ్చే ఎన్నికల్లో రాష్టంలోనే బారి మెజారిటీ తో నాకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు.ఈ సందర్భంగా వివిధ పార్టీల్లోని కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. అంతేకాకుండా వేములపల్లి టిఆర్ఎస్ ముఖ్య నాయకుడు బొద్ధి రెడ్డి రామచంద్ర రెడ్డి గండ్ర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పొలినేని రాజేశ్వరావు గారు,టీపీసీసీ ఆర్గనైజేషన్ సెక్రెటరీస్ సంపెల్లి నర్సింగరావు, జోరుక సదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యారమల్లా రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లాడే మహేందర్, పిఏసీఎస్ డైరెక్టర్ బొద్దిరెడ్డి చంద్రారెడ్డి, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరి వెంకట్ రెడ్డి, పిఏ సిఎసిస్ మాజీ చైర్మన్ లింగరావు, గోలి కిషన్ రెడ్డి,బొమ్మటి సమ్మిరెడ్డి, పిల్లల మల్లయ్య ,మాలహాల్ రావు,మరియు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పార్టీముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పరామర్శ. వేములపల్లి గ్రామంలో రాగల సమ్మయ్య అనే వ్యక్తి కిడ్నీ సమస్యలతో బాధపడుతూ చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్ధిక సహాయం అందించారు.






మహేశ్వరం అసెంబ్లీ ఆర్కెపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో హనుమాన్ టెంపుల్ ధగర వోటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ మెంబర్ రమేష్ గౌడ్ జనరల్ సెక్రెటరీ వెంకటరెడ్డి %ంజూశీనివజూవతీంశీఅ% సుదర్శన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జెనిగా శ్రీశైలం యాదవ్ మరియు బిజెపి నాయకులు పాలుగోన్నారు .

## టీఆర్ఎస్ పార్టీ వల్లే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి

### కోరుట్ల తాజా, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



మల్లాపూర్: సెప్టెంబర్ 28 (ప్రజాపాలన) టీఆరెస్ పార్టీ వల్లే రాష్ట్రం అభివ ృద్ధి పధంలో దూసుకుపోతోందని కోరుట్ల తాజా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మండలంలోని వెంపల్లి, వెంకట్రావుపేట్, వాల్గొండ, పాత దాంరాజ్ పల్లి గ్రామాల్లో పర్యటించి వివిధ కుల సంఘాలకు ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీఆరెస్ ప్రభుత్వం వలనే రాష్టం అభివ ృద్ధి చెందిందని అన్నారు.గత ఆంధ్ర ప్రభుత్వ పాలనలో ఎలాంటి అభివ ృద్ధి జరగలేదాన్నారు.మరొక సారి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను అన్ని రంగాలలో అభివ ృద్ధి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దంవిజయ-నర్సారెడ్డి, వైస్ ఎంపీపీ సుద్దాల నడిపి గంగారాం, నాయకులు, డీలర్ మల్లయ్య, బద్దం నర్సారెడ్డి, మండల అధ్యక్షుడు ఏనుగు రాంరెడ్డి, తోట శ్రీనివాస్, సందిరెడ్డి శ్రీనివాస్, బిట్ల నరేష్, శరత్,మరియ ఆయా గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు కుల సంఘాలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ బరిలో సత్యవతి?

- జెండా, ఎజెండా పై మరికొద్ది రోజుల్లో స్పష్టత??
- ఇక రెడ్యాతో హెూరా హెూరీ పోరు
- ప్రత్యామ్నాయం లేకనే రెడ్యాకు ఓటు వేస్తున్నామంటున్న డోర్నకల్ నియోజకవర్గ ప్రజలు
- రామచంద్రు నాయక్ పై నియోజకవర్గ ప్రజలలో కొరవడిన విశ్వసనీయత
- రెడ్యాకు ధీటైన అభ్యర్థిగా సత్యవతి పైనే ప్రజల విశ్వసనీయత





మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28 (ప్రజా పాలన): దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న డోర్నకల్ అసెంబ్లీ సెగ్మెంట్ ఒకే వ్యక్తి ఏలికతో నియోజకవర్గ ప్రజలు ఒకింత మార్పు కోరుకుంటున్నట్లు తెలియవస్తోంది. రెడ్యా పని తీరు బాగానే ఉన్నా కూడా ఎప్పటికీ ఒక్క అభ్యర్థికే పట్టం కట్టాలా? అని నియోజకవర్గ ప్రజలలో ఆలోచనలు మొదలయ్యాయి. కానీ రెడ్యా కు తగ్గ ధీటైన ప్రజాధారణ ఉన్న అభ్యర్థి ఎన్నికలలో నిలవకపోవడంతో గత్యంతరం లేక రెడ్యానే గెలిపించుకోక తప్పని పరిస్థితి నియోజకవర్గ ప్రజలలో నెలకొని ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రత్యామ్నాయం లేకనే రెడ్యాకు ఓటు.. ఇంతకీ రెడ్యా పై ఉన్న వ్యతిరేకతకు కారణాలు ఏంటి?

రెడ్యా నాయక్ అంటే నియోజకవర్గ ప్రజల నోట్లో నాలుక, నియోజకవర్గంలోని ప్రతి కుటుంభంలో ఒక మనిషి, ప్రఖ్యాత పదవులు వరించినప్పటికీ తాను పుట్టిన తండాలోనే స్థిర నివాసం ఏర్పరుచుకొని, అనునిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేసే నిగర్వి అందుకే ఆయన దశాబ్దాల పాటు డోర్నకల్ నియోజకవర్గాన్ని ఏకచత్రాధిపత్యంగా ఎలగలిగాడు. తాను ఒక్కరే రాజకీయంలో ఉన్నప్పటి కంటే తన వారసులు అయిన కూతురు మాలోతు కవిత, కొడుకు రవి చంద్ర రాజకీయ రంగ ప్రవేశం చేసినప్పటి నుండి రెడ్యా పై నియోజకవర్గ ప్రజలలో వ్యతిరేకత మొదలయిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయినప్పటికీ రెడ్యా ను పార్టీలకతీతంగా అభిమానించే వారు ఇప్పటికీ నియోజకవర్గంలో ఉన్నప్పటికీ, అత్యధికంగా మాత్రం రెడ్యాకు సరిసాటి అభ్యర్థి ఎన్నికలలో పోటీకి నిలవకపోవడం వల్లనే తాము రెడ్యా నాయక్ ను ఎన్నుకోవడం జరుగుతోందని తమ అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు నియోజకవర్గ ప్రజలు.

అనుకూల అంశాలు:

రెడ్యా నాయక్ కు పార్టీలకతీతంగా ఇమేజ్ ఉండడం, నియోజకవర్గంలోనే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండడం, దశాబ్దాల అనుభవం కలిగిన వ్యక్తి, నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉండడం ప్రజలలో ఆయన పట్ల ఇంకా అభిమానాన్ని కొనసాగిస్తున్న అంశాలు.

వ్యతిరేక అంశాలు:

రెడ్యా నాయక్ పట్ల ప్రజలలో ఒకింత అనుకూలత ఉన్నప్పటికీ, ఎప్పటికీ ఆయననే గెలిపించి అందలమెక్కించాలా? వేరేవారికి కూడా అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గంలో మార్పు తేవాలని ప్రజాభిప్రాయాలు వెలువడుతున్నాయి. అంతే కాకుండా కేవలం అధికారం కోసమే ఆయనకు రాజకీయ జన్మనిచ్చి దశాబ్దాల పాటు అధికారం కట్టబెట్టి, మంత్రి పదవిని సైతం ఇచ్చిన కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని కేవలం ఒక ఐదు సంవత్సరాలు అధికారం లేకపోవడాన్ని కూడా జీర్ణించుకోలేక కన్నతల్లిలాంటి పార్టీ ని వదిలి తెరాసలోకి వెళ్లడం, తెలంగాణ సెంటిమెంట్ సమయంలో కూడా కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిపించుకున్నందుకు ఆయన కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మక ద్రోహిలా వ్యవహరించారని కాంగ్రెస్ అనుకూల ఓటర్లు, బూత్ లెవెల్ నాయకులు అభిప్రాయపడుతుండడం, అంతే కాకుండా రెడ్యా గెలుపుకు కారణం కాంగ్రెస్ ఓటర్లు, నాయకులు తప్ప వేరెవరో కాదని, కాంగ్రెస్ పార్టీ ని ఆయన మాత్రమే వదలి వెళ్లారని, ఆయన గెలుపుకు కారణమైన కాంగ్రెస్ పార్టీ ఓటర్లు, నాయకులు ఇంకా కాంగ్రెస్ పార్టీ తోనే ఉన్నారని కొందరు ప్రజలు అభిప్రాయపడుతుండటం ఆయన పట్ల ఉన్నటువంటి వ్యతిరేక అంశాలు.

రామచంద్రు నాయక్ పై కొరవడిన విశ్వసనీయత..

రెడ్యా పై ఉన్న వ్యతిరేకత కారణంగా కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి లీడర్లు, ప్రజలు రామచంద్రు నాయక్ అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తున్నారు. స్థానికేతరుడు కావడం, గత ఎన్నికలలో టిడిపి తరుపున రెడ్యాకు ప్రత్యర్థిగా పోటీ చేసి కేవలం 5% శాతం ఓట్లతో ఓటమి చవిచూసి అప్పటి నుండి నియోజకవర్గ ప్రజలతో అంతగా సత్సంబంధాలు కనబర్చకపోవడం, ప్రస్తుతం మళ్ళీ ఎన్నికల వేళ ఆరు నెలల నుండి నియోజకవర్గ ప్రజలతో సంబంధాలు ఏర్పరుచుకోవడం, అంతే కాకుండా స్థానికేతరుడు (సూర్యాపేట వాస్తవ్యుడు) కావడం, నియోజకవర్గ ప్రజలలో ఆయన పట్ల విశ్వసనీయత అంతగా కనిపించకపోవడానికి కారణాలు. పోయిన ఎన్నికలలో ఓటమి చవిచూసినప్పటికీ గడచినా నాలుగున్నర ఏళ్లలో నియోజకవర్గంలోనే గడుపుతూ ఉన్నట్లయితే రామచంద్రు నాయక్ కు కాస్త అనుకూల వాతావరణం కనిపించేది. రామచంద్రు నాయక్ కు ఉన్న బలమల్లా ఒక్కటే రెడ్యా నాయక్ పట్ల కాంగ్రెస్ శ్రేణులలో ఉన్న వ్యతిరేకత, రెడ్యా నాయక్ పట్ల నియోజకవర్గ ప్రజలలో ఉన్న వ్యతిరేకత తప్ప రామచంద్రు నాయక్ ను స్వయంగా ఇష్టపడి ఆయనకే ఓటు వేయాలనుకునేవారి సంఖ్య మాత్రం తక్కువని అభిప్రాయపడుతున్నారు స్థానిక రాజకీయ విశ్లేషకులు.

అనుకూల అంశాలు:

కాంగ్రెస్ అనుకూల పవనాలు నియోజకవర్గంలో వీచడం, రెడ్యా పట్ల నియోజకవర్గ ప్రజలు వ్యతిరేకత పెంచుకోవడం రామచంద్రు నాయక్ కు అనుకూలించే అంశాలు.

వ్యతిరేక అంశాలు:

తీరా గెలిపిస్తే నియోజకవర్గంలో అందుబాటులో ఉంటాడో లేక తన వృత్తి, స్థానికత రీత్యా సూర్యాపేటలో ఉంటాడో, ఆయనను కలవాలంటే సూర్యాపేటకు వెళ్ళాలా? లేదా హైదరాబాద్ వెళ్ళాలా?? అనే సందేహాలు నియోజకవర్గ ప్రజలలో నెలకొని ఉండడం వ్యతిరేక అంశాలు.

రెడ్యా కు ధీటైన అభ్యర్థిగా సత్యవతి పైనే ప్రజల విశ్వసనీయత..

దశాబ్దాల పాటు గద్దె దిగకుండా పాలించిన రెడ్యాను మొట్టమొదటిసారిగా గద్దె ధించిన చరిత్ర సత్యవతి రాథోడ్ కు మాత్రమే దక్కుతుంది. డోర్నకల్ అసెంబ్లీ సెగ్మెంట్ లో రెడ్యా నాయక్ నిరాటంకంగా 1989 నుండి 2004 వరకు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంఎల్ఏ గా పోటీ చేసి విజయాలను తన కథలో వేసుకొని ముందుకు సాగిన ఆయన రాజకీయ ప్రస్థానానికి 2009 సంవత్సరంలో బ్రేకులు వేసి ప్రజలలో రెడ్యాకు ప్రత్యామ్నాయం నేనేనున్నానని నిరూపించుకున్నారు సత్యవతి రాథోడ్. అయితే 2014 ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసిన సత్యవతికి నియోజకవర్గ ప్రజలు అపజయాన్ని అందించి మళ్ళీ కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన రెడ్యా కే పట్టం కట్టారు. తరువాత మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా రెడ్యా నాయక్ టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవటం జరగడంతో తెరాస నుండి సత్యవతికి డోర్నకల్ టికెట్ రాకపోవడం, రెడ్యాకే తెరాస పార్టీ టికెట్ ఖాయం చేయడంతో రెడ్యా ఎన్నికల ప్రచారం మొదలు పెట్టేసారు. కానీ ఈ సారి డోర్నకల్ ప్రజలు మళ్ళీ సత్యవతి రాథోడ్ తమ నియోజకవర్గ ఎంఎల్ఏ కావాలని కోరుకుంటున్నట్లు జనాభిప్రాయం వ్యక్తమవుతోంది. పార్టీ టికెట్ రాకపోవడంతో నిరుత్సాహ పడిన సత్యవతి తనకు నియోజకవర్గ ప్రజలు అనుకూలంగా ఉన్నారనే విషయం మరియు ప్రస్తుతం రెడ్యా నాయక్ కు ప్రజలలో కొంత మేర వ్యతిరేకత ఉన్నందున ఈ పరిస్థితులు తనకు అనుకూలిస్తాయని తలిచి ఎలాగైనా తనకు అనుకూలించే విజయావకాశాలు ఉన్న తరుణం ను ఉపయోగించుకొని డోర్నకల్ బరిలో నిలవాలని అనుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరి తెరాస అధిష్టానం రెడ్యా కు ఖాయం చేసిందిగా, ఎలా సత్యవతి డోర్నకల్ బరిలో నిలుస్తుందని సందేహాలు కలుగక మానదు. తెరాస అధిష్టానం రెడ్యా ను కాదని సత్యవతి కి డోర్నకల్ టికెట్ ఇచ్చే అవకాశాలు లేవు కాబట్టి మరే ఇతర పార్టీలోకైనా చేరిపోయి మహాకూటమి అభ్యర్థిగానో, లేదా ఇతర పార్టీ అభ్యర్థిగానో అదీ సాధ్యం కాకపోతే స్వతంత్ర అభ్యర్థిగానో మొత్తానికి డోర్నకల్ అసెంబ్లీ సెగ్మెంట్ కు పోటీ చేసి రెడ్యాకు వ్యతిరేకంగా ఉన్న ప్రజలను, వర్గాలను, కాంగ్రెస్ పార్టీ నాయకులను తనకు అనుకూలంగా మార్చుకొని విజయం సాధించాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసిన సమాచారం.

డోర్నకల్ నియోజకవర్గంలో ఎన్నికల వేళ ఎలాంటి పరిణామాలు చోటు చేసుకోనున్నాయో తెలియాలంటే మరికొద్దిరోజులు వేచిఉండక తప్పదు.

## దాహం.. దాహం.. ప్రజాగ్రహం

కంగ్టి ప్రజాపాలన: మండల పరిదిలో ని చాప్ట కే గ్రామా పంచాయతిలో గ్రామ ప్రజలు త్రాగునిటి కోసం గురువారం ప్రధాన కూడలి వద్ద రోడ్డుపై బైటయించి తాగునిరు ఈ గ్రామానికి అందని ద్రాక్షల మారింది గ్రామ ప్రజలు సంబదిత అధికారాలకు విన్నమించిన అధికారుల నిర్లక్షంతో ప్రజలు నిటి కోసం అలడుతున్నారు త్రాగడానికి మంచి నీరు లేక సుమారు2 కిలో మీటర్లు దూరం లో ఉన్న బిరప్ప మందిరం నుండి గ్రామస్తులు నీటికోసం బారులు తీరుతున్నారు రాష్ట్రప్రభుత్వం గొప్పలు చెప్పకుంటున్న మిషన్ భాగిరథ నల్లలో ద్వారా ప్రతి గడపకు ఇస్తాంమన్న వాగ్దానలు మాటలకే పరిమితమయ్యాయి అని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారుత్రాగునీటి కోసం సంబంధిత అధికారులుకు పంచాయతి పత్యేక అధికారిక మధు కు తమ గోడును వినమించినపట్టిచుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారుపంచాయతి సెక్రెటరి విజయలక్ష్మి పలు మరుల్లు త్రాగునీటి బోరును మరమ్మతులు చేయించండి అన్ని వేడుకున్నఅంటి ముట్టనట్టు ఉంటున్నారు. త్రా గు నీ టి సమస్య పరిష్కరించాలని కోరుతూ రోడ్డు పైన దర్న నిర్వహించారు పోలీసులు ధర్నా స్థలానికి చేరుకొన్ని సమస్య పరిష్కారం కోసం ప్రయత్నస్తామని చెప్పారు.. అధికారులు ఇక నైనా స్పంచింది తమ గ్రామాన్నికి త్రాగునీటి సమస్య నుండి కాపాడాలని వినమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజుపటిల్ ,శ్రీనివాస్,విట్టల్,మారుతీ,మారుతి రావు,పెంటన్న,తదితరులుపలుగోన్నారు..

పత్తా లేని ప్రత్యేకాదికారి మధు..

రాష్ట ప్రభుత్వం నియమించిన గ్రామా పంచాయతి స్పెషల్ ఆఫీసర్ మధు త్రాగునీటి సమస్య కోసం గ్రామా ప్రజలుగోడు వినమించిన పటించుకోవడం లేదంటూ గ్రామస్తులు శ్రీనివాస్,మారుతీ,పరమేశ్వర్,తెలిపారు,తమ గ్రమన్నికి ప్రతేకాదికారి నెలకు ఒక్కసారి మాత్రమే వాస్తారని ఎపుడు వస్తారో ఎపుడు పోతారో తెలియదాన్ని అయనపై ఆగ్రహానికి గురైన్నారు

ంగ్టి యస్.ఐ గా నరేష్

కంగ్టి ప్రజాపాలన: కంగ్టి మండల నూతన యస్.ఐ గా జి.నరేష్ పదవి భాద్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తు రాజు బదిలీ పై కామారెడ్డి జిల్లా కి రాంరెడ్డిపేటకి పోలీసుస్టేషన్బదిలీ పైన వెళ్లారు అయన స్థానంలో ఎల్లారెడ్డి లో నిధులు పి యస్ లో నిర్వహించి బదిలీపైకంగ్టి పి యస్ లో నూతన పదవి భాద్యతలు చేపట్యారు...



శేరిలింగపల్లి ప్రజాపాలన న్యూస్ :ఈ రోజు మియాపూర్ లోని తన స్వగృహంలో జనతా కాంగ్రెస్ పార్టీ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు నల్లా సంజీవ రెడ్డి.నియామక పత్రాలను ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర జనతా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా శాంతికుమార్ ను నియమించారు,అలాగే తెలంగాణ రాష్ట్ర జనతా కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం కో ఆర్డినేటర్ గా ప్రసన్నకుమారిని నియమించటం జరిగింది.తెలంగాణ స్టేట్ యూత్ వింగ్ కోఆర్డినేటర్ గా చంద్ర మాసి రెడ్డిని, ఎల్బీనగర్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ గా సంపత్ కుమార్ గుప్తాను నియమించారు

# నర్సింగ్‌రావుకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానం



శేర్లింగంపల్లి ప్రజాపాలన న్యూస్ :ఎన్నికల ప్రచారంలో భాగంగా శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే భిక్షపతియాదవ్ సమక్షంలో టీఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ నర్సింగ్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ ని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగినది. అదేవిధంగా టిడిపి పార్టీకి సంబంధించిన క ృష్ణ గౌడ్ .మూల సురేష్ గౌడ్ .సురేందర్ గౌడ్ మొదలగు వారు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది .గౌడ సంఘం అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ కూడా కాంగ్రెస్ పార్టీలోకి కావడం జరిగింది భిక్షపతి యాదవ్ మాట్లాడుతూ గత గడిచిన కొద్ది కాలంలోనే కాంగ్రెస్ పార్టీలొకి యువకులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరటం చాలా సంతోషకరమైన విషయం ఇలాగే ముందుకు కలిసికట్టుగా నడుస్తూ శేర్లింగంపల్లిలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు.

# కబడ్డి క్రీడాత్సవాల్లో పాల్గొనే క్రీడాకారులకు దుస్తులు అందించిన డిఎస్ రవిచంద్ర



నర్సింహులపేట, సెప్టెంబర్ 28 (ప్రజా పాలన): శుక్రవారం రోజు నర్సింహులపేట మండలం పెద్దనాగరం, గోపతండ యూత్ నాయకులు (టిటిడబ్ల్యుఆర్డిసి మరిపెడ) యూనివర్సిటీలో జరగబోయే కబడ్డి క్రీడాత్సవాల్లో పాల్గొనే క్రీడాకారులకు దుస్తులు స్పాన్సర్ చేశారు డోర్నకల్ నియోజకవర్గ టిఅర్ఎస్ పార్టీ యువజన నాయకులు డియస్ రవిచంద్ర. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా సీనియర్ నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్ గారు తదితరులు పాల్గొన్నారు.

య, మూఢ వీరన్న, సంతోష్, మూడు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుళ్ల పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన ఎడిషన్ డిసిపి మురళీధరన్



ఖమ్మం,సత్తుపల్లి, ప్రజాపాలన: ఈనెల 30వ తేదీ జరగబోయే కానిస్టేబుల్ పరీక్షలు నిర్వహించే కేంద్రాలను ఖమ్మం అడిషనల్ డి సి పి మురళీధరన్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లిలో ఏడు కాలేజీలలో 9 సెంటర్లను ఏర్పాటు చేశామని వీటిలో సుమారు ఐదువేల మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాబోతున్నారని తెలియజేశారు 30వ తేదీ ఉదయం 9 గంటల నుండి పరీక్షా కేంద్రానికి అనుమతిస్తారని బయోమెట్రిక్ విధానం ద్వారా పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని ఒక్క నిమిషం కూడా లేట్ కావద్దని లేట్ అయితే పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని అడిషనల్ డిసిపి మురళీధరన్ తెలియజేశారు ఎలక్ట్రానిక్ వస్తువులు ఏవీ కూడా పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎ.డి.సి.పి మురళీధరన్, సత్తుపల్లి ఎ.సి.పి ఆంజనేయులు ,వైరా ఎ.సి.పి. ప్రసన్న కుమార్ సత్తుపల్లి సి.ఐ. సురేష్ , వి.యం.బంజర్ సి.ఐ.రమేష్ పాల్గొన్నారు.

# తేదేపా నుండి నామ కాంగ్రెస్ నుండి రేణుక పేర్లు పరిశీలన

**●అందరి దృష్టి ఖమ్మంపైనే**

**●టీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ ప్రచారం వేగం**

**●టీడీపీ, కాంగ్రెస్ మధ్య పొత్తు పేచీ**





ఖమ్మం,ప్రజాపాలన: రాజకీయ చైతన్యానికి వేదికగా నిలిచిన ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంపైనే ప్రస్తుతం అందరి ద ృష్టినెలకొంది. ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో సర్వత్రా ఆసక్తి ఏర్పడింది. తాజా మాజీ ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఇప్పటికే టీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో ఆయన నియోజకవర్గంలో మరోసారి గెలిచి పాగావేయాలని వ్యూహంతో ప్రచారం సాగిస్తున్నారు. నాలుగేళ్లలో ఖమ్మం నియోజకవర్గ అభివ ృద్ధికి సుమారు వెయ్యికోట్లతో చేపట్టిన అభివ ృద్ధి, సంక్షేమ పథకాలను, పలు నిర్మాణపనులను ప్రజలకు వివరిస్తూ తన ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఇటు రఘునాథపాలెం మండలంతోపాటు ఖమ్మంనగరంలో కూడా ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమంతో ఎన్నికల ప్రచారంలో నిమగ్నమయ్యారు. మంత్రి తుమ్మలనాగేశ్వరరావు ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం నియోజకవర్గంలో ప్రచారానికి సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఖమ్మంలో జరిగే బహిరంగసభకు రాబోతున్నారు. పాలేరు, ఖమ్మం నియోజకవర్గాలకు కలిపి ఈనెలాఖరులోగా సభ నిర్వహించి టీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని మరింత వేగం చేసేందుకు కసరత్తు జరుగుతోంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి గెలిచిన పువ్వాడ అజయ్‌కుమార్ తర్వాత పరిణామాల్లో టీఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం ఆ పార్టీ నుంచే బరిలోకి దిగారు.

**పొత్తులో ఎవరికి దక్కుతుందో?**

కాంగ్రెస్, టీడీపీ, సీపీఐ మహా కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలోకి దిగాయి. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం విషయంలో కాంగ్రెస్, టీడీపీల మధ్య పొత్తు పోటీ నడుస్తుంది. కాంగ్రెస్ బరిలో దిగాలని కోరుతుంటే బలం మాకుందని ఆసీటు మాకు ఇవ్వాలని టీడీపీ కోరుతోంది. దీంతో ఖమ్మం సీటు ఎవరికన్న స్పష్టత రాలేదు. కాంగ్రెస్ నుంచి కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి పోటీచేస్తారన్న ప్రచారం జోరుగా సాగుతుంది. పార్టీ ఆదేశిస్తే ఎంపీ స్థానానికైనా, ఎమ్మెల్యేకైనా పోటీకి సై అని రేణుకాచౌదరి అంటున్నారు. ఒకవేళ ఆమె పోటీ చేయని పక్షంలో బరిలోకి దిగేందుకు చాలామంది ఉవ్విళ్లూరుతున్నారు. మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరరావు, గాయత్రి గ్రానైట్ అధినేత వద్దిరాజు రవిచంద్ర, (గాయత్రి రవి) మాజీ ఎఎంసీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, టీటీజీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, నాగుబండి రాంబాబు తోపాటు పలువురు టికెట్లు ఆశిస్తున్నారు.

**నామ నాగేశ్వరరావు పోటీ చేస్తారా?**

పొత్తుల్లో భాగంగా ఖమ్మం అసెంబ్లీ సీటు టీడీపీ జాబితాలో ఉందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఖమ్మం సీటు టీడీపీకి కేటాయిస్తే మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పోటీ చేస్తారన్న ప్రచారం నడుస్తోంది. నియోజకవర్గ టీడీపీ నేతలు ఇప్పటికే పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడికి ఖమ్మంనుంచి నామాను బరిలో దించాలని సూచించారు. నామాను కూడా కలిసి ఖమ్మం నుంచి పోటీచేయాలని నేతలు కోరారు. పార్టీ అధ్యక్షుడి నిర్ణయం ప్రకారమే పోటీ ఉంటుందని నామ స్పష్టంచేశారు. నామ నాగేశ్వరరావు పోటీ చేసే పక్షంలోనే ఖమ్మం అసెంబ్లీ సీటు టీడీపీ తీసుకుంటుందని, లేనిపక్షంలో కాంగ్రెస్‌కే పొత్తులో వదిలేయాల్సి ఉంటుందని 'దేశం' నేతలు వివరిస్తున్నారు. సీపీఐ మాత్రం కూటమిలో ఎవరికి కేటాయిస్తే వారికే తమ సహకారం ఉంటుందని చెబుతోంది. సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు కుమారుడు టీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో ఉన్నందున ఆ పార్టీకి నిజంగా ఇది పరీక్షే.

**సీపీఎం అభ్యర్థిగా పలువురి పేర్లు**

ఖమ్మం నియోజకవర్గంలో సీపీఎం కూడా కీలకం. గతంలో పలుసార్లు ఈనియోజకవర్గంనుంచి సీపీఎం గెలుపొందింది. పొత్తులేకుండా తమ్మినేని వీరభద్రం ఖమ్మం నుంచి 2004లో విజయంసాధించారు. ఆయా వర్గాల్లో పటిష్టమైన ఓటుబ్యాంకు కలిగిన సీపీఎం ఈసారి వ్యూహాత్మకంగా అభ్యర్థులను బరిలో దించనుంది. ఖమ్మం నుంచి సీపీఎం అభ్యర్థిగా జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, సీపీఎం జిల్లానేత శ్రీకాంత్, కార్పొరేటర్ అఫ్రోజ్‌సమీనా తదితరుల పేర్లు ప్రచారంలో ఉన్నాయి. మరోవైపు బీఎల్‌ఎఫ్ నుంచి కూడా గట్టి అభ్యర్థిరంగంలో దిగితే వారికి సీపీఎం కూడా వారికి సహకరించే అవకాశం ఉంది. బీజేపీకూడా నియోజకవర్గంలో బరిలోకి దిగేందుకు సన్నాహాలు చేస్తుంది. మరోవైపు టీజేఎస్ నుంచి పాపారావు పోటీ చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు

# జానపద కళలో రాణిస్తున్న ఖమ్మం జిల్లా వాసి పసుపులేటి





ఖమ్మం,ప్రజాపాలన: జానపద కళలకు పెట్టింది పేరు ఖమ్మం జిల్లా ఎర్రుపాలెంమండలానికి చెందిన పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు శ్రీమతి భారతి శ్రీ రామ చంద్రరావు దంపతుల పుత్రుడు 1983 నుండి జానపద కళా రంగం లో రాణిస్తున్నారు నాటక రంగం పై ఆసక్తి తో మధిర లో స్థిరపడ్డారు. సత్యహరిచంద్ర నాటకం లో సత్యకీర్తి సీతా రామాంజనేయ యుద్ధం నాటకంలో బ్రహ్మ రాక్షశి సాయిబాబా చరిత్ర నాటకం లో బట్టు గా నటించారు దొంగ పోలీస్ కానిస్టేబుల్ సాంఘిక నాటకాల లో రాణించారు స్థానిక పార్లమెంట్ సభ్యులు శాసన సభ్యులు చేత ప్రముఖ సంస్థ ల అధినేతలు చేత నాటక పోటీలలో జాతర ఉత్సవాల లో పోటీ నాటకాల్లో రాష్ట్ర స్థాయి నాటకాలలో గొప్పగా నటించి ప్రశంశ పత్రాలు బహుమతులు చాలా అందుకున్నారు వీరిది చక్కని రూపం కమ్మని కంఠం మంచి వాచికం హావభావాలతో అభినయలను గొప్పగా ప్రదర్శించి ప్రేక్షకులను శ్రవనానందం కలిగించి న అందాల కళాకారుడు వీరికి భార్య పుణ్యవతి కుమారులు రవితేజ ముకేశ్ లు వున్నారు తాను ప్రదర్శించుతున్న జానపద కళలకు కుటుంబ సభ్యుల ప్రోత్సాహఉండటం చాలా సంతోషం గా ఉంది అని శ్రీనివాసరావు ప్రజాపాలన కు తెలిపారు

# భగత్ సింగ్ యువతకు ఆదర్శం ఎస్సై పవన్ కుమార్..

ఖమ్మం,ప్రజాపాలన: ఏన్కూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో .ఎఐవైఎఫ్. అఖిల భారత యువజన సమాఖ్య వైరా నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఘనంగా భగత్ సింగ్ జయంతి నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎస్సై పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా %ూ×%.పవన్ కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్ యువతకు ఆదర్శమని స్వాతంత్ర్యం కోసం అతి చిన్న వయసులో ప్రాణాలు అర్పించి దేశ యువతకు ఆదర్శంగా అయ్యారని ఆయన స్ఫూర్తితో దేశాన్ని ముందుకు నడిపేవిధంగా యువత తయారు అవ్వాలని అన్నారు అనంతరం ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మర్ధజు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో చీల్చి బ్రిటీష్ వారిని తరిమికొట్టి యువతకు ధైర్య సాహసాలు నేర్పిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్ ఎం హెచ్ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 112 వ జయంతి

నేరేడుచర్ల. ప్రజాపాలన న్యూస్. విప్లవ వీరుడు భగత్ సింగ్ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాల ధనుంజయ నాయుడు అన్నారు. మండల కేంద్రము లలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన భగత్ సింగ్ 112 వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలు వేసి నివ్వాలర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1919 లో జరిగిన జలియన్ వాలా బాగ్ దురంత%శీ% తో భగత్ సింగ్ కలత చెంది రక్తంతో తడిసిన మట్టిని ఇంటికీ తెచ్చి భారతీయులు రక్తం సాక్షిగా బ్రిటిష్ పాలకులను తరిమి కొట్టడం కోసం అవసరమైతే తన ప్రాణాలను సైతం లెక్క చెయ్య నీ విప్లవ వీరుడు అని నేటి యువత భగత్ సింగ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ క ృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రావుల సత్యం, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు సింహాద్రి, రైతు సంఘం అధ్యక్షుడు కత్తి శ్రీనివాస్ రెడ్డి, ఉదర వెంకన్న, వెంకట్ రెడ్డి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల "ధూం దాం"కు తరలి రావాలి

## - టిఏఎస్ జిల్లా ఇంచార్జ్ డా. డోలి సత్యనారాయణ



మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28 (ప్రజా పాలన): దొరల పాలనకు చర్మ గీతం పాడేందుకు కేసీఆర్ పాలనలో ప్రజల కష్టాలు పాటల రూపంలో ఆతల రూపంలో ప్రజలకు తెలియజేయడానికి తెలంగాణ సాంస్క ృతిక జనసమితి ఆధ్వర్యంలో నిర్ణయాల కిశోరె, అంతడుపుల నాగరాజు సారధ్యంలో అక్టోబర్ 1 సాయంత్రం 5 గంటలకు కరీంనగర్ సర్కిల్ గ్రౌండ్ లో "ధూమ్ ధామ్" కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు టిఏఎస్ జిల్లా ఇంచార్జ్ డా. డోలి సత్యనారాయణ. ఈ సభకు కోదండరాం హాజరవుతున్నందున పెద్ద ఎత్తున జనసమితి కళా బ ృందాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. శుక్రవారం సాయంత్రం స్థానిక టిజెఎస్ పార్టీ కార్యాలయంలో సాంస్క ృతిక జనసమితి జిల్లా కన్వీనర్ భూక్య సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా జిల్లా కో కన్వీనర్ పిల్లి సుధాకర్, నియోజకవర్గ ఇంచార్జ్ పోరిక అభినందన, నాయకులు ఆరుద్ర పరమాత్మా చారి, మాలోతు వెంకన్న, ఇరుగు మనోజ్, పిణ్డరల రాందాసు, ముయ్యబోయిన పాల్గొన్నారు.

# గ్రామంలలో అభివృద్ధి ప్రణాళిక వివరణ సేకరణలో గ్రామ దీపికలు



ఖమ్మం,సత్తుపల్లి, ప్రజాపాలన: సత్తుపల్లి మండల కేంద్రంలో మహిళా సమాఖ్య మరియు ఉపాధిహామీ భవనంలో ఈరోజు జరిగిన గ్రామ దీపికల సమావేశంలో , గ్రామాలలోని రోడ్ల నిర్మాణం త్రాగు నీరు సౌకర్యం నీటిపారుదల, కాలువల నిర్మాణం పాఠశాలలో విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన పథకం, పుస్తకాలు, దుస్తులు పంపిణీ మరియు పబ్లిక్ టాయిలెట్స్, మురుగునీటి కాలువలు, వ్యర్థాల తొలగింపు, వీధి దీపాలు, విద్యుత్ సరఫరా, ప్రజా పంపిణీ, అంగన్వాడీ కేంద్రాల పనితీరు, వైద్య ఆరోగ్య శాఖ పనితీరు, పశు వైద్య సేవలు మొదలగు వాటిపై వివరాలను సేకరించి అక్టోబర్ 2న జరగబోయే పంచాయతీ గ్రామ సభలో వివరించాలని డి పి యం దుర్గయ్య గ్రామ దీపికలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి.పి.యం. దుర్గయ్య ఏ పీ ఓ బాబురావు, ఎ.పి.ఎమ్ సుబ్బారావు మరియు సీసీలు రామారావు, శ్రీనివాస్ క్రీష్ణయ్య , నరేంద్ర మరియు సత్తుపల్లి మండలం గ్రామ దీపికలు పాల్గొన్నారు.

# హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్ సిటీజన్స్



శేరిలింగంపల్లి లోని హుడా ట్రేడ్ సెంటర్ పదవీ విరమణ పొందిన వారు శేరిలింగంపల్లి లోని హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్ సిటీజన్స్ పేరుతో అనేక కార్యక్రమాలు చేస్తున్నామని ఈ విధంగా కాలిగా లేకుండా ఏదో ఒక పని చేసుకుంటు ముందుకు వెళ్తున్నామని హుడా ట్రేడ్ సెంటర్ సీనియర్ సిటీజన్స్ పేర్కొన్నారు. మాకు కాలోనిలో ఉండే పార్కులో మేమంతా కలసి మా సమస్యలు కోసం చర్చించుకుంటామని సీనియర్ సిటీజన్స్ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ సిటీజన్స్ ప్రెసిడెంట్ సిహెచ్. హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి రమణ ముని శ్రీనివాసరావు,సీనియర్ సిటీజన్స్ పి.సత్యనారాయణ మూర్తి,కె. పాండు రంగయ్య, వి.వేణు మోహన్ రావు,వి.సత్యనారాయణ, యెన్ యెస్.బాస్కరం, ఎమ్.చలపతి రావు, యెస్.సీతారామాజనేయులు,కె.లక్ష్మినారాయణ, కె.కాశీ విశ్వనాథం,ఎల్. చినేరయ్య తో పాటు పలువురు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వం బహుళజాతి సంస్థల అనుకూల విధానాలను విడనాడాలి

## ఆన్ లైన్ విక్రయాలకు వ్యతిరేకంగా ఆలిండియా మందుల షాపుల బంద్

ఆన్ లైన్ పద్ధతిలో ఔషధాల విక్రయానికి కేంద్రప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నక్రమంలో ఆలిండియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు ములకలపల్లిలో శుక్రవారం బంద్ నిర్వహించి,తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఏర్పాటైనకార్యక్రమంలో ప్రముఖ రచయిత,కెమిస్ట్ %డ% డ్రగ్గిస్ట్ జిల్లా సంయుక్తకార్యదర్శి యండి.ఉస్మాన్ ఖాన్ మాట్లాడుతూ,ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న మోదీ ప్రభుత్వం బహుళజాతి కంపెనీల ప్రయోజనాలకనుగుణంగా ఔషధాలనుకూడా ఆన్ లైన్ పరం చేసిప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతోందని దుయ్యబట్టారు. ఇప్పటికే సామాన్యుడి వంటగదిలోకి ప్రవేశించిన బడా కంపెనీలు ఔషధరంగంలోకి కూడా ప్రవేసిస్తేప్రజారోగ్యం ప్రమాదంలోపడినట్లేనన్నారు.వెంటనే ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకొని,ఉపసంహరించుకోవాలని, ఈ - పోర్టల్ విధానానికి స్వస్తిపలకాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం నుండిసానుకూలస్పందనలేకపోతే భవిష్యత్తులో ఆందోళనఉధ ృతంచేస్తామని హెచ్చరించారు. శుక్రవారంనాటి ఆలిండియాబంద్ విజయవంతమైంద న్నారు.ఈకార్యక్రమంలో మెడికల్ షాపుల యజమానులు పద్దంబుజ్జి, పుల్లూరువేణు,డి.రమేష్ ,సుబ్రహ్మణ్యం,నాగరాజు,ఇంతియాజ్ ,బి.విశ్వాస్,చెనారావుతదితరులు పాల్గొన్నారు.





# జోలె పట్టి అడుగుతున్నా



మొగుళ్లపల్లి / ప్రజాపాలన : జోలె పట్టి అడుగుతున్న ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించండి మీకు సేవ చేసే అద ృష్టం కలిపించండి అని గండ్ర సత్యనారాయణ అన్నారు. శుక్రవారంనాడు మొగుళ్లపల్లి మండల కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ప్రజాకోసం చేసిన పోరాటాలు చూడండి పదవి ఉన్న లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంట అది నేను రాజకీయాల్లోకి వచ్చినప్పటి ఉన్న మనస్థత్వం అది ఎప్పటి మారదు నాది అన్నారు. సింగరేణి, కెటిపిపి,సమస్యలపై పోరాటాలు చేసి స్థానిక యువతకి ఉద్యోగాలు వచ్చే విధంగా పోరాటాలు, రైతాంగ సమస్యలపై, నీటి వనరులపై ఇలా నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారి కష్టాలలో పాలుపంచుకుంటు నా వంతుగా క ృషి చేసా అన్నారు. టికెట్ ఇస్తా అని నమ్మించి మోసం చేసిన ప్రజలు నీకు మేము ఉన్నాయి.అంటూ మద్దతు తెలుపుతూ ప్రజలే నాకు బీఫామ్ ఇచ్చారు అన్నారు. ప్రజల మద్దతు చూస్తుంటే కొండంత దర్యం వస్తుంది అన్నారు. ఇదే ప్రేమ అభిమానులు చూపిస్తూ తనని గెలిపించాలని కోరారు. సంచుల మూటలతో గ్రామాల్లోకి వస్తున్న వారి మాటలు నమ్మకండి వారి పాలనలో భూపాలపల్లి అభివ ృద్ధి చెందిందో, వాళ్ళు అభివ ృద్ధి చెందరో ప్రజలు గమనించాలి అన్నారు. మీరు ఓటు వేసి గెలిపించిన నాయకులు వేల కోట్లు సంపాదించారే తప్ప మీ బాగోగుల గురించి ఒక్కరోజు ఆలోచించిన పాపాన పోలేదు అన్నారు. వాళ్ళ లాగా నా దగ్గర డబ్బుల మూటలు వ్యాపారాలు లేవు కట్టు బట్టలతో మీ దగ్గరికి వస్తున్న ఈ పేదవానికి ప్రేమతో ఓటు వేసి గెలిపిస్తారని ఆశిస్తున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట వెంకట్రావు, యార రవికుమార్, తక్కళ్ళపల్లి రాజు, మండ రవి, రాము, రఫీ మరియు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన బద్దంపల్లి వాసులు

మొగుల్లపల్లి / ప్రజాపాలన :మండలంలోని కొరికిషాల, గ్రామ పంచాయితీ పరిధిలోకి బద్దంపల్లి గ్రామ వాసులు మాజీ ఛీఫ్ విప్ గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో గురువారం చేరారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కోసం పాటుపడే పార్టి కాంగ్రెస్ అని,తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెసుదే అన్నారు.రానున్న రోజుల్లో మా బ్రతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ పాలన రావాలని కోరుతూ .పార్టీలో చేరమన్నారు.మా నాయకుడు గండ్ర వెంకటరమణారెడ్డిని మెజారిటీతో గెలిపించుకుంటామన్నారు.చేరిన వారిలో బద్దం మల్లారెడ్డి.నిరంజనరెడ్డి.యల్లా చిరంజీవి.మధుకర్.రాజు స్వామి. జయపాల్ రెడ్డి.30 .మంది దాకా చేరారు.

# ఘనంగా భగత్ సింగ్ 111 వ జయంతి



కూకట్ పల్లి:(ప్రజాపాలన) కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్, రాజు కాలని భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అద్వర్యంలో స్వాతంత్రయోధుడు ఉరితాడును ముద్దాడిన భరత మాత ముద్దు బిడ్డ అమర వీరుడు కీర్తి శేషులు శ్రీ భగత్ సింగ్ 111 వా జయంతి సందర్భాముగా ఏర్పాటు చేసిన విగ్రహం కు పులామాల వేసి అనంతరం అన్నదానం ప్రారభించిన శ్రీ పన్నాల హరీష్ రెడ్డి .

# తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల "ధూం దాం"కు తరలి రావాలి

## - టిఏఎస్ జిల్లా ఇంచార్జ్ డా. డోలి సత్యనారాయణ



మహబూబాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 28 (ప్రజా పాలన): దొరల పాలనకు చర్మ గీతం పాడేందుకు కేసీఆర్ పాలనలో ప్రజల కష్టాలు పాటల రూపంలో ఆతల రూపంలో ప్రజలకు తెలియజేయడానికి తెలంగాణ సాంస్క ృతిక జనసమితి ఆధ్వర్యంలో నిర్ణయాల కిశోరె, అంతడుపుల నాగరాజు సారధ్యంలో అక్టోబర్ 1 సాయంత్రం 5 గంటలకు కరీంనగర్ సర్కిల్ గ్రౌండ్ లో "ధూమ్ ధామ్" కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు టిఏఎస్ జిల్లా ఇంచార్జ్ డా. డోలి సత్యనారాయణ. ఈ సభకు కోదండరాం హాజరవుతున్నందున పెద్ద ఎత్తున జనసమితి కళా బ ృందాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. శుక్రవారం సాయంత్రం స్థానిక టిజెఎస్ పార్టీ కార్యాలయంలో సాంస్క ృతిక జనసమితి జిల్లా కన్వీనర్ భూక్య సత్యనారాయణ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా జిల్లా కో కన్వీనర్ పిల్లి సుధాకర్, నియోజకవర్గ ఇంచార్జ్ పోరిక అభినందన, నాయకులు ఆరుద్ర పరమాత్మా చారి, మాలోతు వెంకన్న, ఇరుగు మనోజ్, పిణ్డరల రాందాసు, ముయ్యబోయిన విజయ, మూఢ వీరన్న, సంతోష్, మూడు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మరో పార్టీ వద్దు టీఆర్ఎస్ మాకు ముద్దు

ఖమ్మం,ప్రజాపాలన: ఏన్కూరు మండలంలోని రాయమాదారం ఎర్రబోరు తండా గ్రామాలను శుక్రవారం నాడు మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్లాల్ పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వమే తెలంగాణలో అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని ప్రజలు తనను ఆశీర్వదించి ఓట్లు వేయాలని అన్నారు గెలిపిస్తే వచ్చే టీఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి స్థాయిలో అభివ ృద్ధి జరగడం ఖాయమన్నారు కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఓ సైనికుడిలా పనిచేసి గెలిపించాలని కోరారు అనంతరం గ్రామ ప్రజలు టిఆర్ఎస్క ఓటు వేస్తామని మదనలాల్ గారి నాయకత్వం వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు మళ్ళీ మీరే మా ఎమ్మెల్యే అవ్వాలని కెసిఆర్ సారే సీఎం అవ్వాలని ప్రతిజ్ఞ.పూజలు . చేశారు ఈ కార్యక్రమంలో.జిల్లా రైతు సమన్వయ సభ్యుడు గుత్తా వెంకటేశ్వరరావు. మొహన్రవు. మార్కెట్ చైర్మన్ సక్రునాయక్ .గిద్దగిరి సత్యనారాయణ .ఆది బాస్కెర్.మెడ దర్మరవు.కట్ట సత్యనారాయణ .తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం ఎదుట బెల్టుషాపును తొలగించాలి



కల్లూరు, ప్రజాపాలన న్యూస్, సెప్టెంబర్ 27 : మండల పరిధిలోని పెద్దకోరుకొండి రామాలయం ఎదుట నిర్వహిస్తున్న బెల్టుషాపును వెంటనే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. రామాలయానికి వచ్చే భక్తులకు ఈ బెల్టుషాపు మూలానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న దాఖలాలే లేవని అంటున్నారు. రామాలయానికి వచ్చే మహిళా భక్తులు బెల్టుషాపు నుండి వచ్చే దుర్వాసన తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆ బెల్టుషాపు యజమాని ఆడిందే ఆట పాడిందే పాటగా ఆ బెల్టుషాపులోనే పాలకేంద్రం, చిల్లరకొట్టు నడుపుతూ మూడు పువ్వులు ఆరు కాయలు మాదిరి తన వ్యాపారాన్ని యధేచ్ఛగా కొనసాగిస్తున్నాడు. అసలే రామాలయం ఎదుట బెల్టుషాపు అందులో అక్కడే మూల మలుపు. బెల్టుషాపులో సేవించిన మద్యం ప్రియులు ద్విచక్ర వాహనాలతో వేగం రావటం మూలానా ప్రమాదాలు జరిగి ప్రాణహాని కలగకముందే సంబంధిత అధికారులు స్పందించి రామాలయం ఎదుట నుండి ఆ బెల్టుషాపును తొలగించి స్థానికుల ఇబ్బందులను తొలగించాలని అక్కడివారు కోరుకుంటున్నారు.

## బొమ్మకల్లులో కార్డన్ సెర్చ్: డిఎస్పి మదన్ లాల్



తొర్రూరు మహబూబాబాద్/ (ప్రజాపాలన): తొర్రూరు డివిజన్ పరిధిలోని పెద్ద వంగర మండలంలోని బొమ్మకల్ గ్రామంలో జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఆధ్వర్యంలో కార్డాన్ సెర్చ్ చేశారు ఈ సెర్చింగ్ లో బైకులు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు, డిఎస్పి మదన్ లాల్, సిఐ చేరాలు, ఎస్సై నాగేశ్ పాల్గొన్నారు.

### చార్మినార్ పెడెస్టేరియన్ ప్రాజెక్ట్ ద్వారా

# హెరిటేజ్ నిర్మాణాలకు పూర్వ వైభవం

(మొదటి పేజీ తరువాయి)ప్రాజెక్ట్కు రూ. 12.28కోట్లు భారత ప్రభుత్వం అందిస్తుండగా రూ. 5.26కోట్లు రాష్ట్ర ప్రభుత్వం, జీహెచ్ఎంసీ రూ. 17.55కోట్లు అందిస్తున్నాయి. చార్మినార్ బ్యూటిఫికేషన్, స్వచ్ఛ కార్యక్రమాల నిర్వహణ, మౌలిక సదుపాయల కల్పన, బ్యాటరీతో నడిచే వాహనాలు అందించడం తదితర పనులను చేపట్టడానికి రూ. 8,19కోట్లను ఎన్.టి.పి.సి కేటాయించింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ పథకంలో భాగంగా ఈ నిధులను ఐకానిక్ ప్రాజెక్ట్ క్రింద చార్మినార్ అభివ ృద్ధికి కేటాయించింది. వీటితో పాటు లాడ్ బజార్లో గజిబిజీగా ఉన్న దుకాణాల ముందు బాగాలు తొలగించి ఆకర్షనీయమైన ఎలివేషన్ కలిగేలా ముఖ్యంగా హైదరాబాద్ నిర్మాణ శైలీ ప్రతిబింబించేలా పునరునిర్మాణ చర్యలను చేపట్టారు.

**మదీన నుండి పత్తర్గట్టి వరకు ఆక్రమణల తొలగింపు**

చార్మినార్ నుండి గుల్జార్ హౌస్ వరకు చేపట్టిన గ్రానైట్ పేవ్మెంట్ పనులు పూర్తి అయ్యాయి. మదీన నుండి పత్తర్ఘట్టి మార్గంలో స్ట్రీట్ స్కేపింగ్ పనులు పూర్తయ్యాయి. చార్మినార్ పరసర ప్రాంతాల్లో సెంట్రల్ లైటింగ్ను గ్రానైట్ రాతిని అర్చిన అనంతరం పూర్తి చేస్థాయిలో చేపడుతారు. పత్తర్ఘట్టి, మదీన గుల్జార్హౌస్ మార్గాల్లో ఉన్న వారసత్వ కట్టడాల పరిరక్షణ పనులు పూర్తయ్యాయి.ఫ్లెక్స్ బ్యానర్లు, గజిబిజీగా ఉన్న హోర్డింగ్లు తొలగించడంతో గుల్జార్ హౌజ్ మార్గంలో ఉన్న హెరిటేజ్ భవనాలు స్పష్టంగా కనిపిస్తూ పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి.

**దాదాపు 400 ఏళ్లకు పైగా ఉన్న చార్ కమాన్ల పునరుద్దరణ**

చార్మినార్ నిర్మాణం పూర్తి అయిన తదుపరి సంవత్సరం 1592 లో చార్మినార్ చుట్టూ నాలుగు కమాన్ లను నిర్మించారు. చార్ కమాన్, కాలీ కమాన్, మచిలీ కమాన్, షేర్ ఏ బాతుల్ కమాన్ అనే నాలుగు కమాన్లను 60 అడుగుల ఎత్తు, 30 అడుగుల వెడల్పు లో ఇండో పర్షియన్ పద్ధతిలో నిర్మించారు. ఈ నాలుగు అత్యంత హుందాగా చార్మినార్తో పాటు హైదరాబాద్ నగరానికి ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. ఈ నాలుగు కమాన్ల నిర్వహణపై తీవ్ర నిర్లక్ష్యం వహించడంతో కమాన్లపై ఫ్లెక్సీలు, విద్యుత్ వైర్లు, సైన్బోర్డులు, ఆక్రమణలతో ఉండి వాటి వైభవాన్ని కోల్పోయాయి.

ఈ నాలుగు కమాన్లపై మొక్కలు మొలవడం, ట్రాఫిక్ వల్ల వచ్చే ధ్వని, వాయు కాలుష్యంతో కమాన్లు శోభను కోల్పోయాయి. చారిత్రక వారసత్వ సంపదగా గుర్తించిన ఈ చార్ కమాన్లను పునరుద్ధరణకు ప్రత్యేకంగా 87లక్షల రూపాయలను జీహెచ్ఎంసీ కేటాయించింది. ఈ నిధులతో నాలుగు కమాన్ల ప్లాస్టరింగ్ పనులు, మరమ్మతులు, సాంప్రదాయక పద్ధతిలో చార్కమాన్ల పునరుద్ధరణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే పెచ్చులు ఊడిన ఈ కమాన్లకు మరమ్మతులు విచ్చలవిడిగా ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, మేక్లను తొలగించడం, చార్ కమాన్లపై ఏర్పాటు చేసిన షాపులను తొలగించడం తదితర పనులను చేపట్టారు.

**రూ. 60లక్షలతో ముర్గిచౌక్ క్లాక్టవర్ పునర్నిర్మాణం**

హైదరాబాద్ స్టేట్ ప్రధాన మంత్రిగా 1887 నుండి 1894 వరకు ప్రధాన మంత్రిగా ఉన్న పైగా వంశస్తుడైన నవాబ్ అస్మాన్ జా బహదూర్ చార్మినార్ సమీపంలో మహబూబ్ చౌక్ను చతురస్రం ఆకారంలో నిర్మించారు. ఈ చౌక్ మధ్యలో ఐదు అంతస్తుల క్లాక్ టవర్ను కూడా నిర్మించారు. నాలుగువైపులా నాలుగు పెద్ద గడియారాలతో టర్కీ నిర్మాణ శైలీలో 1892లోనిర్మించిన ఈ క్లాక్టవర్ పునరుద్దరణ పనులకు 60లక్షల రూపాయలను జీహెచ్ఎంసీ మంజూరు చేసింది. ఈ క్లాక్ టవర్ పునరుద్దరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

**ముర్గీచౌక్ మార్కెట్కు పూర్వవైభవం**

దాదాపు 125 సంవత్సరాల చరిత్ర కలిగిన ముర్గీ చౌక్కు ప్రపంచంలోనే ఓ ప్రత్యేకత ఉంది. ఈ ముర్గీ చౌక్లో దొరకని పక్షిజాతి లేదు. రానురాను జంతు, పక్షి ప్రియులకు ఆందోలనలతో కేవలం కోళ్లు, వన్యప్రాణి చట్టం పరిధిలోకి రాని కోళ్లు, బాతులు తదితర పక్షిజాతులను మాత్రమే విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ముర్గీచౌక్కు మరమ్మతులు చేయించి పూర్తిగా పటిష్టం చేయడానికి చర్యలు చేపట్టారు.

**మదినా నుండి గుల్జార్ హౌజ్ వరకు ఆక్రమణల తొలగింపు**

మదినా నుండి గుల్జార్ హౌజ్ వరకు ఇరువైపులా ఉన్న మార్గాల్లో హోర్డింగ్లు, బ్యానర్లను పూర్తిగా తొలగించడమే కాకుండా హెరిటేజ్ కట్టడాల దుకాణాల ముందు చిందర వందరగా ఉన్న దుకాణాల పేరును తెలియజేసే సైన్ బోర్డులను జీహెచ్ఎంసీ తొలగించింది. ఈ మార్గంలో అన్ని వ్యాపార, వాణిజ్య, దుకాణాలకు ఒక మాదిరిగా ఉండే నేమ్ ప్లేట్లను ఏర్పాటు చేయమన్నారు.

**మోజంజాహీ మార్కెట్కు గత వైభవం**

సుప్రసిద్ధ మోజంజాహీ మార్కెట్ పునరుద్దరణకు రూ. 10కోట్ల ప్రాథమిక అంచనాతో పునరుద్దరణ పనులను జీహెచ్ఎంసీ చేపట్టింది. 1935లో చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ తన రెండవ కుమారుడైన నవాబ్ మోజంజా బహదూర్ పేరుతో నిర్మించాడు. 1.77 ఎకరాల విస్తీర్ణంలో 120షాపులతో నిర్మించిన ఈ మార్కెట్ 1947 వరకు ప్రముఖ పాన్ బజార్గా ఉండేదని అప్పటి వారు అంటారు. ఇక్కడ దొరకని పాన్ వెరైటీలు ఉండవు. క్రమక్రమంగా పూలు, మటన్, బేకరీ, ఐస్క్రీమ్ షాపులకు ఇది ప్రసిద్ధిగా మారింది. పాత బస్తీ, కొత్త బస్తీలకు నాంధిగా దీనిని నిర్మించారు. హైకోర్టు, ఉస్మానియా ఆసుపత్రి, సిటీ కళాశాల మాదిరిగా మోజంజాహీ మార్కెట్ నిర్మాణ శైలీ ఉంటుంది. పూర్తిగా ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు, బ్యానర్ల ఏర్పాటుతో పూర్వవైభవాన్ని కోల్పోయిన మోజంజాహీ మార్కెట్ను పునరుద్ధరిస్తున్నారు. హైదరాబాద్ నగర చారిత్రక వారసత్వ నిర్మాణం కేశాలానికి ప్రతీకగా నిలిచిన మోజంజాహీ మార్కెట్ 87 ఏళ్ల నిర్మాణ అనంతరం పునరువైభవ కలుగనున్నందున చరిత్ర ప్రేమికులు, నగరవాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌజ్ ఫౌంటెన్ను ఇటీవల జీహెచ్ఎంసీ పునరుద్దరించింది. చార్మినార్తో పాటు పరిసర ప్రాంతాలు పూర్తిస్థాయిలో అభివ ృద్ధి చేయడానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వ డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ మంత్రిత్వ శాఖ స్పెషల్ స్వచ్ఛ ఐకానిక్ ప్లేస్గా ప్రకటించడం పట్ల నగర మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటి మేయర్ బాబా ఫసియుద్దీన్లు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ ప్రెసిడెంట్గా మసర్ధి రమేష్



బీరుపూర్: సెప్టెంబర్ 28 (ప్రజాపాలన) బీరుపూర్ మండల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా మసర్ధి రమేష్ ను ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం మ ృత్యుంజయం నియమించారు. పార్టీకి విధేయుడుగా ఉంటూ ఎన్నో సంవత్సరాల నుండి పార్టీకీ సేవను గుర్తించి అధ్యక్ష పదవి ఇచ్చారు. రమేష్ మాట్లాడుతూ మండలంలోని ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీకి సైనికులుగా తీర్చి దిద్దుతానని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొండ్ర రాంచందర్ రెడ్డి జితేందర్ యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రత్యేకంగా క ృతజ్ఞతలు తెలియజేశారు.

## బిఎల్ఆర్ బ్రదర్స్ ఉచిత మెగా వైద్య శిబిరం



దామరచర్ల ప్రజా పాలన న్యూస్.... మండల కేంద్రంలో అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్ అమ్మ హాస్పటల్ బ ృందం చే ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుంది .ఈ శిబిరంలో అన్ని ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు చేసి రోగులకి ఉచిత మందుల పంపిణీ చేయడం జరుగుతుంది ఇట్టి వైద్య శిబిరానికి దామరచర్ల మండలం ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు వినియోగించుకోవాలి .వైద్య సేవలు నిర్వహించు స్థలం "శాంతినికేతన్ స్కూల్" దామరచర్ల వైద్య సేవలకు వచ్చిన రోగులకు ఉదయం అల్పాహారం మరియు మధ్యాహ్న భోజన వసతి ఉచితంగా కలదు.